ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్: కొండా


ర్యాలీలో పాల్గొన్న విశ్వేశ్వర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: భారతదేశాన్ని హిందూ ధర్మాన్ని రక్షిస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమే అని బీజేపీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మహేశ్వ రం నియోజకవర్గంలోని ఆర్‌కేపురం, సరూర్‌నగర్ డివిజన్ పరిధిలో నిర్వహించిన బీజేపీ బైక్ ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో నరేంద్ర మోదీకి పోటీ లేదన్నారు. దేశం మొత్తం ఫిర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ నినదిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో గ్యారంటీ హామీల పేరుతో మోసం చేస్తోందన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఈ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోతారని విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.

లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి: ఎమ్మెల్యే


సుధీర్‌రెడ్డిని కలిసిన ఎస్సీ సెల్ నాయకులు

నాగోలు: మల్కాజిగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఎల్‌బీనగర్ నియోజకవర్గం ఎస్సీ సెల్ నాయకులను కోరారు. గురువారం బీఆర్‌ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ, లోక్‌సభ ఎన్నికల్లో ఎల్‌బీనగర్ నియోజకవర్గం నుంచి బీఆర్‌ఎస్ అభ్యర్థి లక్ష్మారెడ్డికి అత్యధిక ఓట్లు పడేలా కష్టపడి పని చేయాలన్నారు. బీఆర్‌ఎస్ ఎస్సీ విభాగం కార్యదర్శి మల్లెపాక యాదగిరి, వినోద్‌కుమార్, బాలాజీ గైక్వాడ్, గాలయ్య, రవి, పాల్గొన్నారు.

ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా..

మల్కాజిగిరి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి వైష్ణవీ ప్రసాద్


నాగోలులో వైష్ణవీ ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న మహిళలు

నాగోలు: ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని మల్కాజిగిరి స్వతంత్ర ఎంపీ అభ్యర్థి పెండ్యాల శేషసాయి వరప్రసాద్ (వైష్ణవీ ప్రసాద్) అన్నారు. గురువారం ఎల్‌బీనగర్ నియోజకవర్గ పరిధిలోని నాగోలు, బండ్లగూడ, ఉప్పల్ పరిధిలోని వివిధ కాలనీల్లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్ మాట్లాడుతూ, మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలోని యువతకు, మహిళలకు స్థానిక పరిశ్రమల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించడం తన లక్ష్యమన్నారు. మహిళా సాధికారత కోసం, వారికి ఆదాయ వనరులు సమకూర్చేందుకు ప్రత్యేక ప్రణాళిక రచిస్తానని, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల పరిరక్షణకు, వైదిక ధర్మ పూర్వవైభవం కోసం కృషి చేస్తానన్నారు. బ్రహ్మశ్రీ సుభాష్ పత్రిజీ ఆశీస్సులతో పిరమిడ్ పార్టీ బలపర్చిన తనను ఫ్లూట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారం ఈ సందర్భంగా వైష్ణవీ ప్రసాద్‌కు కాలనీవాసులు సంఘీభావం తెలిపారు. నాయకులు దుడ్డు సుబ్రహ్మణ్యం, రాజేశ్వరరావు, ప్రబల విశ్వనాథం, కైలాస్, రజని, సువర్ణ పాల్గొన్నారు.

నేడు కాగడాలతో కాంగ్రెస్ నిరసన ప్రదర్శన

మన్సూరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులు నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం 6 గంటలకు ఎల్‌బీనగర్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహం నుంచి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వరకు ఎల్‌బీనగర్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాగడా ప్రదర్శన నిర్వహిస్తామన్నారు. యూత్ కాంగ్రెస్ ఎల్‌బీనగర్ అధ్యక్షుడు గుర్రం శ్యాం చరణ్‌రెడ్డి తెలిపారు. ఎల్‌బీనగర్‌లోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడు తూ, యువజన కాంగ్రెస్ నేతలు, ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు.

ఎన్నికలకు సర్వం సమాయత్తం

- పోలింగ్ శాతం పెంపుపై దృష్టి
- స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకొనేందుకు చర్యలు
- ఇంటింటికీ ఓటరు చీటీల పంపిణీ


ఇంటింటికీ ఓటరు చీటీలను పంపిణీ చేస్తున్న సిబ్బంది

ఎల్‌బీనగర్: పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో అధికార యంత్రాగం అన్ని రకాలుగా సమాయత్తమవుతోంది. పోలింగ్ శాతం పెంచడంతో పాటు ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించకునేలా అధికారులు సర్వం సిద్ధ చేస్తున్నారు. ఓటు వేసేవారికి ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా పోలింగ్ కేంద్రం సమాచారంతో కూడిన ప్రత్యేకంగా ఓటరు సమాచార చీటీలను ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్నారు.

పోలింగ్ శాతం పెంచేలా...

ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచడంపై ఎన్నికల సంఘం ఈసారి మరింత దృష్టి సారించింది. ఓటర్లలో చైతన్యం నింపే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటోంది. దివ్యాంగులు, వృద్ధులు ఇంటి నుంచే ఓటు హక్కు వినియోగించుకునేలా వెసులుబాటు కల్పించారు. ఓటు వేసేందుకు వచ్చే వారికి ఉపయోగపడే విధంగా ఓటరు సమాచార చీటీలను అందిస్తున్నారు. ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన సమయంలో సమాచార చీటీలో ఉన్న వివరాల ఆధారంగా సులభంగా త్వరగా ఓటు వేసేందుకు వీలవుతుంది. చీటీలో ఉన్న వివరాలను పోలింగ్ అధికారులు, ఆయా పార్టీల ఏజెంట్లు సరి చూసుకోవడం ద్వారా సమయం వృథా అయ్యే అవకాశం ఉండదు. దీంతో ఓటరు చీటీలు అందరికీ అందేలా సంబంధిత అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాల అమలు


నాగోలులో ఎన్నికల ప్రచారంలో శ్రీనివాస్ గుప్తా

నాగోలు: కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. గురువారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగోలు డివిజన్ పరిధిలోని అయ్యప్పకాలనీ, హనుమన్‌నగర్, సహారా రోడ్‌లో ఆయన ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎల్‌బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, చిరంజీవి, నాగోలు డివిజన్ అధ్యక్షుడు మంజులారెడ్డి, గౌరీ, భవానీ తదితరులు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్‌లో...

మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్‌గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలోని సామనగర్, శ్రీ సిద్ధివినాయక కాలనీ, సీబీఐ కాలనీ, విజయ్‌నగర్ కాలనీ, ఆఫీసర్స్ కాలనీ, గాంధీనగర్, శ్రీరామనగర్, అనంతవేణి కాలనీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

'రాగుల పార్టీ మారడం క్షమించరానిది'

వనస్థలిపురం: ఇతర పార్టీ నుంచి వచ్చిన రాగుల వెంకటేశ్వర్‌రెడ్డికి బీజేపీ అధిష్టానం వనస్థలిపురం కార్పొరేటర్‌గా టికెట్ కేటాయిస్తే పార్టీ కార్యకర్తలు తీవ్రంగా కృషి చేసి ఆయనను కార్పొరేటర్‌గా గెలిపించారని, ఆయన తన స్వార్థం కోసం బీజేపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం బాధాకరమని బీజేపీ ఎల్‌బీనగర్ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, జిల్లా నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు అన్నారు. గురువారం వనస్థలిపురంలో వారు విలేకరులతో మాట్లాడరు. వెంకటేశ్వర్‌రెడ్డి బీజేపీ కార్పొరేటర్‌గా గెలిచినప్పటి నుంచీ కార్యకర్తల మధ్య విభేదాలు సృష్టిస్తూ, నాయకులను అవమానించేవారని అన్నారు.అయినా.. కార్పొరేటర్‌గా ఆయనను గౌరవిస్తూ వచ్చామని, నమ్మకద్రోహంతో పార్టీ మారడం క్షమించ రానిదన్నారు. పార్టీలోని వారిని కాదని ఇలాంటి వారికి అవకాశం ఇవ్వకుండా పార్టీ అధిష్టానం చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి మంచి స్పందన లభించిందని ఆలయ ట్రస్ట్ చైర్మన్ గుండ మల్లయ్య తెలిపారు. మలక్‌పేటలోని యశోద ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో ఆలయ సిబ్బందితో పాటు సుమారు 60 మంది పరీక్షలు చేయించుకున్నారన్నారు.కార్డియాలజీ, జనరల్ మెడిసిన్ వైద్యులు సేవలు అందించారని, ఉచితంగా బీపీ, మధుమేహ పరీక్షలు చేశారని తెలిపారు.

నిరంతర సాధన, తల్లిదండ్రుల సహకారంతో ఉత్తమ ఫలితాలు



సాక్షి, సిటీబ్యూరో: అత్యుత్తమ బోధన, క్రమశిక్షణతో కూడిన నిరంతర సాధన, తల్లిదండ్రుల సహకారం వల్లే ఉత్తమ ఫలితాలు సాధించగలిగామని 10వ తరగతిలో ప్రతిభ చాటుకున్న విద్యార్థులు పేర్కొన్నారు. గురువారం గడ్డిఅన్నారం డివిజన్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు అభినందన కార్యక్రమం జరిగింది. పాఠశాల ఏజీఎం సతీష్, ప్రిన్సిపాల్ సువర్ణరేఖ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, లహరి, అక్షద, వైష్ణవి, యోగిత 10 జీపీఏ సాధించగా, 9.8 జీపీఏతో ఐదుగురు, 9.7 జీపీఏతో ఇద్దరు, 9.5 జీపీఏతో నలుగురు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారన్నారు. 50 శాతం మంది విద్యార్థులు 9 జీపీఏ ఆపైన సాధించారన్నారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రవీందర్ రెడ్డి, అకడమిక్ కో-ఆర్డినేటర్ జితేందర్, అకాడమిక్ డీన్ నరేష్, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి సురేందర్ రెడ్డి, 10వ తరగతి ఇన్‌ఛార్జి కృష్ణవేణితో పాటు విద్యార్థులు విద్యారాణి, అలివేలు మంగ, సరిత, మాధవి లత, జయప్రద, మాధవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం కబ్జాకు యత్నం.. అడ్డుకున్న అధికారులు

మలక్‌పేట: మూసారంబాగ్ డివిజన్‌లోని ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేసేందుకు యత్నించగా రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. వివరాలు.. శాలివాహననగర్ వాంబే క్వార్టర్స్ వెనుక భాగం పార్కు సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని విద్యుత్ కార్యాలయం కోసం కేటాయించారు. కొన్ని కారణాల వల్ల కార్యాలయానికి మరో స్థలం కేటాయించారు. ఖాళీగా ఉన్న స్థలాన్ని కబ్జా చేయడానికి గురువారం కొందరు వ్యక్తులు జేసీబీతో చదును చేస్తుండగా.. స్థానికులు మండల రెవెన్యూ అధికారులుకు ఫిర్యాదు చేశారు. తహసీల్దార్ జయశ్రీ ఆదేశాల మేరకు మండల స్పెషల్ ఆర్ఐ మధుసూదన్‌రెడ్డి, ఎంఆర్ఐ రమాదేవి ఘటనా స్థలానికి చేరుకుని పనులను అడ్డుకున్నారు. ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేయడానికి యత్నిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

ఘనంగా త్యాగరాజ స్వామి జయంతి ఉత్సవాలు

దిల్‌సుఖ్‌నగర్: భారతీయ కళాసమితి ఆధ్వర్యంలో ఆర్‌కేపురం డివిజన్ అల్కాపురి కాలనీలో త్యాగరాజ స్వామి 257వ జయంతి ఉత్సవాలు, 23వ వాగ్గేయకార సంగీత ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గురువారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక, సంగీత కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సమితి అధ్యక్షుడు నర్సింహారావు, ఉపాధ్యక్షుడు నారాయణ, సెక్రటరీ కృష్ణ తాండవ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే బడుగు, బలహీన వర్గాల సంక్షేమం

చైతన్యపురి: దేశంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ సీనియర్ జనరల్ సెక్రటరీ, తెలంగాణ ఉద్యమ యోధుడు పోల్కం శ్రీనివాస్ అన్నారు. మల్కాజిగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి గెలుపు కోసం మేరు యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదిమూలం శంకర్ ఆధ్వర్యంలో గడ్డిఅన్నారం డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

దేశ రక్షణ, అభివృద్ధి మోదీతోనే సాధ్యం


సమావేశంలో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

నాగోలు: దేశ రక్షణ, అభివృద్ధి మోదీతోనే సాధ్యమని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్ యాదవ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం గురువారం నాగోలు డివిజన్ పరిధిలోని మమతానగర్, వెంకట్‌రెడ్డినగర్‌లలో సురేందర్ యాదవ్ ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రధాన మంత్రిగా మోదీని మరోసారి చూడాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. దేశాభివృద్ధి కోసం మోదీని మరోసారి గెలిపించాలని కోరారు. మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శివశంకర్, విజయ్ శంకర్, మహేష్ శెట్టి, మనోజ్ కుమార్, నరేందర్‌రెడ్డి, పంపారి మనోజ్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఈటలను భారీ మెజార్టీతో గెలిపించాలి

చైతన్యపురి: మోదీతోనే దేశ రక్షణ, అభివృద్ధి సాధ్యమని గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం కార్పొరేటర్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని పలు కాలనీల్లో నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. రాజేందర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు చిలుకూరి రాంరెడ్డి, మురళి, దాసరి జయప్రకాష్, మధుసూదన్ రెడ్డి, ధనరాజ్, దినేష్, సతీష్, రవికుమార్, నర్సింగ్ ముదిరాజ్, గిరియాదవ్, వెంకట్‌రెడ్డి సందీప్, గిరీష్, టింకు పాల్గొన్నారు.

బీఎన్‌రెడ్డి నగర్‌లో...

బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ బీజేపీ బూత్ ఇన్‌ఛార్జీలు, అధ్యక్షులతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా అధ్యక్షుడు సామరంగారెడ్డి, పార్లమెంటు కోఆర్డినేటర్ వేణుగోపాల్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, మరోసారి మోదీని గెలిపిచాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజలంతా బీజేపీ పట్ల సానుకూలంగా ఉన్నారని, మల్కాజిగిరి పార్లమెంటు అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు కోసం సమష్టిగా కృషి చేయాలన్నారు.

మరోసారి ఎంఐఎంకు అవకాశం ఇవ్వండి


అక్బర్‌బాగ్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే బలాల

మలక్‌పేట: ఎంఐఎం హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి గురువారం అక్బర్‌బాగ్, మూసారంబాగ్ డివిజన్లలో ఎన్నికల ప్రచారం చేశారు. కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి పతంగి గుర్తుకు ఓటేసి ఎంఐఎంను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంఐఎంతో పాతబస్తీ అభివృద్ధి సాధ్యమని, ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ఎంఐఎంకు మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచారంలో అక్బర్‌బాగ్ కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రజకుల సమస్యల పరిష్కారానికి ముందుంటా..

మలక్‌పేట: రజకుల సమస్యలను పరిష్కరించేందుకు ముందుటానని హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. గురువారం సాయంత్రం మూసారంబాగ్ రజక భవనంలో తెలంగాణ రజక దోభీ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. పతంగి గుర్తుపై ఓటు వేసి తనను మరోసారి గెలిపించాలని కోరారు. అంతకు ముందు అసదుద్దీన్ ఒవైసీ, ఎమ్మెల్యే అహ్మద్ బలాల, మాజీ కార్పొరేటర్ అస్లాంను రజకులు సన్మానించారు. మూసారంబాగ్ అధ్యక్షుడు వై. సత్తయ్య, ప్రధాన కార్యదర్శి నర్సింహ, శంకర్, బి. యాదగిరి, గోవిందరావు, స్వామి, యాదగిరి, చంద్రశేఖర్, జెక్రీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతుగా ప్రచారం

హస్తినాపురం: కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీల్లో ఐదింటిని నెరవేర్చిందని మిగతావి ఎన్నికల అనంతరం నెరవేరుస్తుందని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాతా నాయక్ అన్నారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతామహేందర్‌రెడ్డి విజయం కోసం కుమార్తె మనీషాతో కలిసి హస్తినాపురం డివిజన్‌లోని శివసాయినగర్, అర్పిత ఎన్‌క్లేవ్, శ్రీనగర్‌కాలనీ, విరాట్‌నగర్‌కాలనీ, సుభాష్‌చంద్రబోస్‌కాలనీ, దత్తనగర్ కాలనీల్లో సుజాతా నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

Format C-1

(for candidate to publish in Newspaper-TV)

Declaration about Criminal Cases

(As per the Judgement dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and Address of Candidate	:	**LAXMA REDDY RAGIDI** H No. 1-5-9/1, STREET NO 8, GREEN HILLS COLONY, HABSIGUDA, UPPAL, MEDCHAL-MALKAJGIRI DISTRICT, TELANGANA, PIN CODE 500007
Name of Political Party	:	BHARAT RASHTRA SAMITHI
Name of Constituency	:	**07-MALKAJGIRI PARLIAMENTARY CONSTITUENCY**

I, LAXMA REDDY RAGIDI, a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents:

(A) Pending Criminal Cases

Sl. No.	Name of Court	Case No. and dated	Status of Case(s)	Section(s) of Acts Concerned and brief description of offence(s)
1	**Hon'ble XVII ACMM, Nampally Hyderabad**	**Not yet Numbered**	**Pending**	**U/s. 324, 323, 504, 427, 506 of IPC Allegations of causing hurt, Provocation, Causing damage and loss, criminal intimidation etc.,**

(B) Details about cases of conviction for criminal offences

Sl. No.	Name of Court & date(s) of order(s)	Description of offence(s) & punishment imposed	Maximum Punishment Imposed
Not Applicable			

ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే కఠిన చర్యలు: దర్పల్లి

లింగోజిగూడ: ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కాంగ్రెస్ పార్టీ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. వడ్డెర బస్తీ నుంచి జనప్రియ కాలనీ మీదుగా సరూర్‌నగర్ చెరువు వరకు రూ.3.5 కోట్లతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణం చేపట్టారు. జనప్రియ కాలనీ నుంచి సరూర్‌నగర్ ,కర్మన్‌ఘాట్ ప్రధాన రహదారి వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మించిన స్థలం తమదంటూ దానిని ధ్వంసం చేయాలని ఇటీవల కొందరు చూశారని కాలనీవాసులు రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన గురువారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ యజమాని అనుమతితోనే బాక్స్ డ్రెయిన్ నిర్మించారని, గతంలో చేసుకున్న ఒప్పందానికి కట్టుబడి ఉండాలని అన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని, త్వరలో బాక్స్ డ్రెయిన్‌కు ఆనుకొని 30 అడుగుల రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఘనంగా 'స్వరఝురి' వందో సంగీత విభావరి

దిల్‌సుఖ్‌నగర్: స్వరఝురి కల్చరల్ అసోసియేషన్ వారు 100 సంగీత విభావరులు నిర్వహించడం అభినందనీయని ప్రముఖ్య సంగీత దర్శకుడు మాధవ పెద్ది సురేష్ అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ వాసవీ కాలనీలో సీనియర్ సిటిజన్ భవనంలో స్వరఝురి కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వందో సంగీత విభావరి నిర్వహించారు. స్వరఝురి కల్చరల్ అసోసియేషన్, కొమర్రాజు ఫౌండేషన్ ద్వారా అనేక సేవాలు చేస్తున్న కొమర్రాజు జ్ఞానకుమార్‌ను ఈ సందర్భంగా మాధవపెద్ది సురేష్ అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖ గాయకుడు తాతా బాలకామేశ్వర రావును సత్కరించారు. ఇదే సభలో ప్రముఖ తెలుగు గజల్ రచయిత్రి డా.శ్యామల రాసిన శ్యామల స్వరాంజలి భక్తి గీతాల పుస్తకాన్ని ఆవిష్కరించారు. యువ గాయకుడు కొమర్రాజు ప్రశాంత్ కుమార్, వర్ధమాన గాయకులు హనుమంత రావు పాడిన పాటలు శ్రోతలను ఉర్రూతలూగించాయి. విశిష్ట అతిథిగా ప్రముఖ రచయిత చిమ్మపూడి శ్రీరామమూర్తి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఈట కేవీ రావు, గాయని రామలక్ష్మి,, రాజ్యలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి


ఆర్‌కేపురంలో ప్రచారం చేస్తున్న భాస్కర్‌రెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: చేవెళ్ల ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ప్రతినిధి, మహేశ్వరం నియోజకవర్గ సీనియర్ నాయకుడు దేప భాస్కర్‌రెడ్డి కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీ, ఆర్‌కేపురంల్లో గడప గడపకూ వెళ్లి రంజిత్‌రెడ్డిని గెలిపించాలి కోరారు. ఆర్‌కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్ నేత, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి, పగడాల ఎల్లన్న, వంగాల శ్రీకాంత్ రెడ్డి, శ్యామ్ సుందర్ గౌడ్, పాము యాదగిరి, చిలకరాజు సాయి, జగదీష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశం సమగ్రాభివృద్ధి: వంగ


ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వంగ మధుసూదన్‌రెడ్డి, ఈటల జమున

చంపాపేట: త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి అధికారం ఇస్తేనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందని చంపాపేట డివిజన్ కార్పొరేటర్, రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు వంగ మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమునతో కలిసి డివిజన్ పరిధిలోని నిర్మలానగర్, దుర్గానగర్, క్రాంతినగర్, రాజిరెడ్డి నగర్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి ఈటల రాజేందర్‌కు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కాలనీ సంక్షేమ సంఘ ప్రతినిధులు చంద్రమోహన్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, గోపి, ప్రవీణ్, ప్రతాప్‌రెడ్డి, యాదగిరిరెడ్డి, ఆనంద్, విష్ణువర్ధన్‌రెడ్డి, అనంతలక్ష్మి, రవీందర్‌రెడ్డి, సద్ది సందీప్‌రెడ్డి, దశరథగౌడ్ తదితరులు పాల్గొన్నారు.